





# వాడవాడల ఎగిరిన
# మువ్వన్నెల జెండా

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమైక్యత వజ్రోత్సవ వేడుకలు
### ఖమ్మంలో జాతీయజెండాను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ అజయ్
### కొత్తగూడెంలో హాజరైన ప్రభుత్వ విప్ రేగా, మధిరలో సీఎల్పీనేత భట్టి హాజరు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** మువ్వెన్నల జెండా రెపరెపలాడింది.. వాడవాడల జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జాతీయ జెండాను పలువురు ప్రముఖులు అవిష్కరించారు. ఖమ్మం నగరంలోని పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరు కాగా, కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు హాజరైయ్యారు. అలాగే ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరై జెండా అవిష్కరించారు. పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి పువ్వాడ గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు, ప్రైవేట్ సంస్థలు,

- మిగతా 2లో

## నేడు ఖమ్మం సంబరాలు

- హాజరు కానున్న సినినటులు, సింగర్స్
- ప్రారంభించనున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, సీపీ

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** తెలంగాణ జాతీయ సమైక్యత వజోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో 'ఖమ్మం సంబరాలు' సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా జరుపుకోనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టే ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు.ఎస్ వారియర్స్ హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారం భించి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. అయితే ఈ సాంస్కతిక కార్యక్రమాలకు సినినటులు హాజరు కానున్నారు. జబర్ధస్ పేమ్ రచ్చ రవి,



సింగర్స్ సింహ ఆధ్వర్యంలో ప్రముఖ కమిడియన్స్, సింగర్స్

- మిగతా 2లో

### టీఆర్ఎస్, బీజేపీలకు స్వాతంత్ర్యంపై
# మాట్లాడే హక్కులేదు



### ఏనాడు పోరాటంలో పాల్గొనలేదు
### రాజకీయ లబ్దికోసం సెంటిమెంట్ రగిలిస్తున్నారు
### నాడు, నేడు ప్రజలకు అండగా ఉన్నది కాంగ్రెస్ ఒక్కటే
### విలేకర్ల సమావేశంలో మండిపడిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ఖమ్మంప్రతినిధి/మధిర, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** ఆనాడు జరిగిన తెలంగాణ స్వాతంత్ర పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేని టిఆర్ఎస్ బిజెపిలు ప్రజల్లో సెంటిమెంటు రగిలించి రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే పోటాపోటీగా సభలు నిర్వహిస్తున్నాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మధిర క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా భూమికోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం గురించి చర్చ జరగాలని అన్నారు. దున్నేవాడికి భూమి కావాలన్న పోరాటం నుంచి భూమి హక్కు చట్టం ఎట్లా వచ్చింది? టెన్ ఎన్.ఎస్సీ యక్ట్ తీసుకొచ్చి భూమిపై హక్కు కల్పించి తొలుత పట్టాలు ఎవరు పంపిణీ చేశారన్న దానిపై చర్చ

- మిగతా 2లో

# వివేకంతో విద్వేషాన్ని ఓడిద్దాం



### బంగారు తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు
### ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పథకాలను ప్రవేశపెడుతుంది
### సాయుదపోరాటంలో బీజేపీ పాత్ర ఎక్కడుంది
### వజ్రోత్సవ వేడుకల్లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమం ఈ 17 సెప్టెంబర్, 2022 నాటికి 75వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రజలందరికీ జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ జెండాను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆవిష్కరించారు.అనంతరం పోలీసు వారి గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు.

- మిగతా 3లో





# వాడవాడల ఎగిరిన మువ్వన్నెల జెండా

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయాలు అన్ని చోట్ల మువ్వెన్నల జెండాను అవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భవ వేడుకలను ఏ విధంగా అయితే ఘనంగా జరుపుకున్నారో..? అదే తరహాలో జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలను కూడా జరుపుకున్నారు.

**ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్ హాజరు**

తెలంగాణ జాతీయ సమైక్యత వజోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఖమ్మం జిల్లా పురోగతిని ప్రజలకు తెలియజేసారు. దళితబంధు పథకం క్రింద మంజూరైన 54 గూడ్స్ వాహనాలు, 3 కార్లు, గిరిజన సంక్షేమ శాఖ కు సంబంధించి రూరల్ ట్రాన్స్ పోర్ట్ పథకం క్రింద 6 గురు ఎస్టి లబ్ధిదారులకు గూడ్స్ వాహనాలు అందచేశారు. ముఖ్యమంత్రి గిరి వికాసం క్రింద 6 గురు లబ్దిదారులకు పంప్ సెట్లు పంపిణీ చేశారు. వేడుకల్లో ఏర్పాటుచేసిన పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం,జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ కమిటి ఛైర్ పర్సన్ లక్ష్మి ప్రసన్న, ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్. మధుసూదన్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్ధ విక్రమ్ సింగ్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఖమ్మం సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

హాజరుకానున్నారు. అందుకు గాను భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్యక్రమాలు తిలకించడానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ హొటళ్ల వారిచే 14 ఫుడ్ స్టాళ్లు ఏర్పాటుచేస్తున్నట్లు, అలాగే 6



గేమింగ్ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వారు అన్నారు. లైటింగ్, బారికెటింగ్, స్టేజ్ ఏర్పాట్లను వారు పరిశీలించారు. ప్రముఖ కళాకారులు హైపర్ ఆది, మోహన భోగరాజు సింహా, ఆడితిభావరాజు, జయంతి, అభిజిత్ తదితరులతో పాటు జిల్లా పర్యాటక శాఖ సమన్వయంతో పిల్లల డ్యాన్స్ కార్యక్రమాలు వుంటాయని అన్నారు. కార్యక్రమాలు సా. 5.00 గంటల నుండి రా. 9.00 గంటల వరకు జరుగుతాయని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మునిసిపల్ కమిషనర్'ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, మునిసిపల్ ఏఇ సతీష్, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా సమైక్యత వజ్రోత్సవ వేడుకలు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ... జిల్లా ప్రజలకు, పోలీస్, హెూంగార్డు మరియు మినిస్ట్రీయల్ స్టాఫ్ కు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ అవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సతీమణి మరియు స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి హృదయ్ మినన్ గారు పోలీస్ కమిషనర్ గారితో కలసి జాతీయ జెండా అవిష్కరించి విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు.



పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అదేవిధంగా పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ శభరిష్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, పోలీస్ శిక్షణ కేంద్రాలోఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండా అవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్ ,ఏసీపీలు అంజనేయులు, రామోజీ రమేష్ , రవి, ప్రసన్న కుమార్ , వెంకట స్వామి, ఏవో అక్తరునీసాబేం, సిఐలు అంజలి,సాంబరాజు, తుమ్మ గోపి, ఆర్ఐ లు శ్రీనివాస్ , రవి, సాంబశివరావు, శ్రీశైలం పాల్గొన్నారు.

# టీఆర్ఎస్, బీజేపీలకు స్వాతంత్ర్యంపై మాట్లాడే హక్కులేదు

(మొదటి పేజీ తరువాయి)

జరగాలని సూచించారు. వజ్రోత్సవాలు జరుపుకుంటున్న ఈ సంవత్సరకాలం ప్రతి ఉమ్మడి జిల్లాలో ఆనాడు రజాకర్ల సైన్యాన్ని అడ్డుపెట్టుకొని దేశముఖ్ లు జాగిర్దారులు, జమీందారులు ప్రజలపై జరిపిన దాష్టీకాలు, దాడులు, అరాచకాలపై చర్చ జరగాలని తెలిపారు. ఆనాడు రైతులు కూలీలు ప్రజలను హింసించి ఎట్టి చాకిరి చేయించుకొని స్త్రీల మానాలను దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు ఎవరిని హింసించారు? ఎవరు పీడింపబడ్డారు? ఆనాడు గ్రామాల్లో ప్రజలు ఎవరిచేత ఇబ్బందులు పడ్డారో చర్చ జరిగితే మతోన్మాద శక్తులు వక్రీకరిస్తున్న చరిత్ర కాకుండా అసలైన చరిత్ర ప్రజలకు తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశముకులు, జాగిర్దారులు, జమీందారులు విధించిన భూమి శిస్తు పండించిన పంటకు సైతం ఎక్కువగా ఉండడంతో దున్నేవాడికే భూమి కావాలని ఆనాడు కమ్యూనిస్టులు సంఘాలు పెట్టి వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, శృతి మించిన విసునూరు రామచంద్ర రెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా భూమి కావాలని సంఘం నాయకులు ర్యాలీ తీస్తున్న క్రమంలో విసునూరు రామచంద్రారెడ్డి దొర రౌడీ మూకలు, ప్రైవేటు సైన్యం జరిపిన కాల్పుల్లో దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడని అన్నారు.

దున్నేవాడికే భూమి హక్కు కావాలని సంఘాలు పెట్టి పోరాడుతున్న కమ్యూనిస్టు నాయకులు దొడ్డి కొమరయ్య మరణం తర్వాత సాయుధ పోరాటం ద్వారానే న్యాయం జరుగుతుందని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిపారని తెలిపారు. ఆనాడు ఒక వైపు దున్నేవాడికి భూమి కావాలని దొరలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్న క్రమంలోనే నిజాం రాజ్యం నుంచి తెలంగాణకు స్వాతంత్రం కావాలని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసి గాంధీ ఆలోచనలు ప్రచారం చేస్తూ స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా గ్రంధాల ఉద్యమం చేపట్టారని పేర్కొన్నారు. ఆనాటి కాంగ్రెస్ నాయకులు సత్యాగ్రహంతో పాటు అనేక ఉద్యమాలు చేసి స్వాతంత్ర ఉద్యమాన్ని రగిలించారని, తెలంగాణలో నిజాం రాచరిక పరిపాలనలో పీడనకు గురవుతున్న ప్రజల బాధలు, దొరల ఆగడాలు, దాష్టీకాలు, దాడుల గురించి ఆనాటి ప్రధాని నెహ్రూ తో మాట్లాడి ఈ ప్రాంతానికి స్వరాజ్యం ఇవ్వాలని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులు వేడుకున్నారని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో జనరల్ చౌదరి నాయకత్వాన ఆనాటి ప్రధాని నెహ్రూ తెలంగాణకు ఆర్మీ సైన్యాన్ని పంపించి 1948 సెప్టెంబర్ 17న నిజాం రాజును లొంగదీసుకుని తెలంగాణకు స్వాతంత్రం కల్పించారని, దున్నేవారికి భూమి కావాలని కమ్యూనిస్టులు చేసిన పోరాట లక్ష్యాన్ని 1952లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు నెరవేర్చారని పేర్కొన్నారు.

ప్రజల లక్ష్యాలను చట్టబద్ధం చేస్తూ రైతులకు భూములపై హక్కులు కల్పిస్తూ భూమి హక్కు చట్టాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఆనాడు గడీల పాలనలో జరిగిన రాచరిక దుర్మార్గపు చేష్టలు, జాగిర్దారులు జమీందారులు దేశముఖ్‌లు ఎట్టి పేరు తోటి ప్రజలపై చేసిన దాడులు, అరాచకాలు, దాష్టీకాలు, ఆకృత్యాలు ఎంత భయంకరంగా ఉండేవో చర్చ జరగాలన్నారు. ఇలా చర్చలు జరగడం వల్ల ఆనాటి ప్రజల లక్ష్యాన్ని నెరవేర్చడానికి అద్భుతమైన చట్టాలు చేసుకుని ప్రజా సంక్షేమ రాజ్యం ఏర్పాటు చేసుకోవడానికి వీలుం టుందని తెలిపారు. రాష్ట్రంలో అద్భుతమైన ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పడి ప్రజా సంక్షేమ రాజ్యాన్ని నిర్మించడానికి ఈ చర్చలో వల్ల వచ్చిన ఫలితాలు దోహద పడతాయని అన్నారు.

దేశానికి స్వాతంత్రం వచ్చిన 1947 ఆగస్టు 15 రోజును ఎలా జరుపుకుంటామో 1948 సెప్టెంబర్ 17ను కూడా తెలంగాణ స్వాతంత్ర దినోత్సవంగానే జరుపుకొని మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు.

Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవీ , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రెజుమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టీవి తెలుగు న్యూస్ చానల్





# ఆర్టీసి ప్రజల ఆస్థి..

**ఎన్ని ఇబ్బందులు వచ్చిన ప్రజా రవాణాను ఆపం..**

**పేదల రవాణా సౌకర్యం మరింత మెరుగు చేస్తా..**

**కల్లురు బస్ స్టాండును ప్రారంభించిన మంత్రి పువ్వాడ..**

**కల్లూరు,ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** పేదల రవాణా సౌకర్యం అయిన ఆర్టీసి సంస్థను కాపాడుకుని, ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సత్తుపల్లి



నియోజకవర్గం కల్లూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రయాణికుల ప్రాంగణం (బస్ స్టేషన్) ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఉన్న బస్సులను కాపాడుకుంటూ పేద వాడి ప్రజా రవాణాను మరింత మెరుగు పర్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమ్మె సమయంలో రోజుకు దాదాపు 13కోట్ల రూపాయల ఆదాయం వచ్చే పరిస్థితుల నుండి రోజుకు 1.50 కోట్లకు పడిపోయినప్పటికీ ఉద్యోగులు, సంస్థను కాపాడుకున్నామని వివరించారు. ఇది మరువకముందే కావిడ్ మహమ్మారి వచ్చి పడింది.. దానిని అధిగమించడానికి చాలా కష్టపడాల్సి వచ్చిందని, దాదాపు రెండు సంవత్సరాలు సంస్థ గడ్డుకాలం అనుభవించామని పేర్కొన్నారు. ఇలాంటి అనేక విపత్కర పరిస్థితుల నుండి అనేక మార్లు ముఖ్యమంత్రి కేసీఅర్ గారు కాపాడుతున్నారని, 6నెలలు మాత్రం బస్సులు పూర్తిగా డిపోకే పరిమితం కావడం సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇంతటి కష్టాల్లో ఉన్నా కూడా కేసీఅర్ గారు ఎక్కడ వెనకడుగు వేయలేదని, పైగా సంస్థను, ఉద్యోగులను ప్రోత్సహించి నిధులు వెచ్చించి ప్రజా రవాణా ను కాపాడుతున్నారన్నారు. సంస్థ సంరక్షణకు బడ్జెట్ లో 15వందల కోట్లు కేటాయించి 49వేల మంది ఉద్యోగులను, సంస్థను కాపాడుతున్నారని వివరించారు. అనేక విపత్కరమైన పరిస్థితులను ఎదుర్కొంటు కూడా కూడా ఉద్యోగులకు 44%శాతం ఫిట్మెంట్, ఐ.ఆర్ ఇచ్చి కాపాడుకున్నామన్నారు. డీజిల్ రెట్లు విపరీతంగా పెరిగిపోయిందని, ఒక్క రోజుకు దాదాపు 6లక్షల లీటర్ల ప్రస్తుతం వినియోగిస్తూన్నామని అన్నారు. ప్రతి లీటర్ అదనం రూ.40 పెట్టి కొంటున్నామన్నారు.

పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం రవాణా సంస్థను నాలుగు విభాగాలుగా విడదీసి ప్రైవేట్ పరం చేసే యోచనలో ఉందన్నారు. మిగతా రాష్ట్రాల్లో ప్రజా రవాణా నిర్వహణ నుండి ప్రభుత్వం తప్పుకునే ఆలోచనలో ఉందని, దీనితో పాటు పలు రాష్ట్రాలు ఆర్టీసీని ప్రైవేటు పరం చేస్తుంటే తెలంగాణ ఆర్టీసి సంస్థ మాత్రం ప్రజల కోసం, ప్రజల రవాణా ను మెరుగు పర్చి వారికి సేవలు అందించాలనే దృక్పథంతో ఇంతటి భారాన్ని మొస్తున్నామని వివరించారు. ఉన్న బస్సులను కాపాడుకుంటూ మరిన్ని బుస్‌లను కొనుగోలు చేయలని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆర్టీసి ప్రజల అస్థి అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, స్థానిక ఎమ్మెల్యే ల నిధులు కేటాయించాలని కోరామని, ఇప్పటికే విజ్ఞప్తి చేయడం జరిగిందని, అందులో భాగంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య స్పందించి తన సీడీపీ నిధుల నుండి రూ.10 లక్షలు కేటాయించడం హర్షణీయం అన్నారు. దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని, మన సమస్యలను సాధ్యమైనంత మేర పరిష్కరించకుంటే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు ఇవ్వగలమన్నారు. ప్రస్తుతం ప్రయాణికుల కంటే మాకు ఉచిత సర్వీలులైన బడి పిల్లలు, సీనియర్ సిటిజన్స్, సీజన్ టికెట్స్, జర్నలిస్ట్, రైతులు ఇలా వివిధ రకాల ఉచిత సేవలు ప్రయాణికులు ఉన్నారని అన్నారు. ఆర్టీసీని ఆదరించాలని, సాధ్యమైనంత వరకు ఆర్టీసి బస్ లోనే ప్రయాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కోసమే ఆర్టీసి ఉందని గమనించాలని, ఇది ప్రజల అస్తి అని పేర్కొన్నారు.. అనంతరం బస్ స్టాండ్ నిర్మాణ పనుల్లో ముందుకొచ్చిన దాతలను శాలువాతో సత్కరించారు.

# వివేకంతో విద్వేషాన్ని ఓడిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సందేశమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమం అని అన్నారు.ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల పండుగ అని, ఇది కేవలం ఒక కులానికో మతానికో సంబంధించినది కాదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేవలం ఎనిమిది సంవత్సరాలు మాత్రమే, అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సమర్ధ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది అని మంత్రి అజయ్ అన్నారు.దేశం నివ్వెరపోయేలా ప్రగతి సాగిస్తున్నదని, ప్రక్కనున్న మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల ప్రజలు తమను తెలంగాణ రాష్ట్రంలో కలపాలని అనేక విజ్ఞప్తులు వస్తున్నాయని వివరించారు.రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల



కరంటు ఉన్నాయని, మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని అన్నారు.ఇతర రాష్ట్రాలలో కరువు పరిస్థితులు ఉన్నాప్పటికి వరి ధాన్యం పండించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి కేసీఅర్ గారు ఈమధ్యనే నూతనంగా మరో 10 లక్షల పెన్షన్లు మంజూరు చేశారని అన్నారు.రాష్ట్రంలో కోటి ఐదు లక్షల కుటుంబాలు ఉంటె, దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో 45 లక్షల మంది పేదలకు పెన్షన్లను అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు.మిగతా రాష్ట్రాలలో రూ. 500, రూ.1000 అందిస్తే మన రాష్ట్రంలో రూ.2000, రూ. 3000 అందిస్తున్నామని, బీడీ, బొదకాలు, డయాలిసిస్ రోగులకు కూడా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం మనది అని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 230 గా ఉన్న గురుకుల పాఠశాలలను 1000 కి పెంచడం జరిగిందని, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యను అందిస్తున్నామని, ఎన్నడు లేని విధంగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలలో సీట్ల కోసం ఎమ్మెల్యేల సిఫారసు లెటర్ లు తీసుకునే స్థాయికి వచ్చామని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా ఉన్నామని, తెలంగాణ రాష్ట్రంలో అందరూ సంతోషంగా ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.రాష్ట్రంలో సంపదను పెంచి ప్రజలకు పంచుతున్నామని, 65 లక్షల మంది రైతులకు రూ.15 వేల కోట్లు రైతుబంధు,45 లక్షల మందికి ఆసరా పెన్షన్ ల ద్వారా రూ.15 వేల కోట్లు అందిస్తున్నామన్నారు.కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ల ద్వారా రూ. 9 వేల కోట్లను 13 లక్షల మందికి అందజేశామని, కేసీఆర్ కిట్ 11 లక్షల మందికి దాదాపు రూ.6వేల కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు.మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు అందిస్తున్నామని, ఒక్క ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోనే రూ.300 కోట్ల రూపాయలతో ఇంటింటింటి నల్లాల ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర కొత్త సెక్రటేరియట్ కు రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టుకుని వారిని గౌరవించుకున్నామన్నారు. వారి పేరును నూతన సెక్రటేరియట్ కు పెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని అందుకు కేసీఅర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.భారత పార్లమెంట్ కు కూడా అంబేద్కర్ గారి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేశామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.అనంతరం దళిత బంధు లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్,సీపీ విష్ణు ఎస్ వారియర్,మేయర్ పునుకొల్లు నీరజ,సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి,ప్రజాప్రతినిధులు,కార్పొరేటర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.






vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# తెలంగాణ ప్రజల వీరత్వం హొంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వమే నేటి తెలంగాణ విమోచనం

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్

**జూలూరుపాడు/అశ్వారావుపేట సెప్టెంబరు 17(విజయం న్యూస్):** తెలంగాణ ప్రజల వీరత్వం హొంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వంతో 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజలకు విమోచనం కలిగి స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగర వేసిమాట్లాడారు దశాబ్దాల స్వాతంత్ర ఉద్యమ ఫలితం బ్రిటిష్ పాలన అంతమై 1947 ఆగస్టు 15 భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, దేశమంతా స్వాతంత్ర సంబరాలు జరుపుకుంటున్న వేళా హైదరాబాద్ సంస్థాన్ ప్రజలు మాత్రం ఆ అదృష్టం లేకుండా . తెలంగాణ లో నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయిందన్నారు. రజాకార్ల అకృత్యాలను అయన నాయకులకు వారు వివరించారు.

నిజాం నిరంకుశ పాలన,రజాకార్ల ఆకృత్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ విముక్తి కోసం పోరాడిన యోధుల యొక్క చారిత్రక గాధలను వాళ్ళ త్యాగాలను స్మరించుకుంటూ వీరుల త్యాగాలను ఈ తరానికి తెలియజేసే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఉద్యమ సమయంలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతానని పలికిన కెసిఆర్ తెలంగాణ ప్రజలు మరయు బిజెపి పోరాట ఫలితంగా నేడు తెలంగాణ ఏర్పడిన ఎనిమిది సంవత్సరాల తర్వాత నేడు కెసిఆర్ తలొగ్గి సెప్టెంబరు 17 ను అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. సమైక్యత పేరుతో ఉత్సవాలు నిర్వహించడం దీనికి నిదర్శనం అన్నారువిమోచన జెండా ఎత్తడమే కాదు నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల అకృత్యాలు కూడా ప్రజలను చెప్పాలని వారన్నారు. నిజాం, రజాకార్ల ఆకృత్యాల నుండి తెలంగాణ ప్రజల విముక్తికి ఉద్యమించిన వీరుల త్యాగాలను తెలియజేయాలన్నారు.తెలంగాణ చరిత్రను వక్రీకరించకుండా నేటి తరానికి తెలియచేయవలిసిన బాద్యత ఉందన్నారు.ఈ లికార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి నున్నా రమేష్ , కిసాన్ మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ , బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్ ,గిరిజన మోర్చా జిల్లా నాయకులు భుక్య శ్రీను, దళిత మోర్చా మండల అధ్యక్షుడు దర్శనాల కృష్ణయ్య, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు భూక్య రవి, సిరిపురపు గోపాలరావు , కొమ్మినేని సత్యనారాయణ ,చిలుకూరి కిరణ్ ,వందనపు సుబ్బు, వెంకటలల్, నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికీ విద్రోహామే

### సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు

### సి పి ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మణుగూరులో సదస్సు

**మణుగూరు సెప్టెంబర్ 17 (విజయం న్యూస్):** సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజలకు జరిగింది, విమోచనో,విలీనమో కాదని,ముమ్మాటికీ విద్రోహమేనని సి పి ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు.

సెప్టెంబర్ 17న విద్రోహ దినాన్ని పాటిస్తూ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా పార్టీ భద్రాచలం డివిజన్



కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలోని పద్మశాలి భవన్ లో డివిజన్ కార్యదర్శి మోరా రవి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆవునూరి మధు పాల్గొని మాట్లాడుతూ... 1948 సెప్టెంబర్ 13 న నాటి కేంద్రంలోని నెహ్రూ నాయకత్వాన గల యూనియన్ సైన్యాలు నిజాం సంస్థానాన్ని యూనియన్ లో కలిపేందుకు పోలీస్ యాక్షన్ అని పేరు పెట్టి 50వేల సైన్యాన్ని దించి తెలంగాణ సాయుధ పోరాటంతో బెదిరిపోయిన నిజాం, సెప్టెంబర్ 17న నెహ్రూ తో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకుని కేవలం సైన్యం ప్రవేశించిన ఐదు రోజులకే నిజాం నవాబు లొంగిపోయినట్లుగా ప్రకటించి యూనియన్ సైన్యాన్ని ఉపసంహరించకుండా మూడు సంవత్సరాలు ఇక్కడే మకాం పెట్టిందని అన్నారు. నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు విప్లవకారుల నాయకత్వంలో కొద్ది సంవత్సరాలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని సాగించిందని. నిజాం అనుకూల జమీందారులు ,జాగిర్దారులు, దేశముఖ్ లు రజాకార్లకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా తమ ప్రాణాలను బలిపెట్టి పోరాడారని.ఈ పోరాటం లో 4000 మంది విప్లవ యోధులు తమ ప్రాణాలను త్యజించారని. అనేక విజయాలు సాధించారని. 10 లక్షల ఎకరాల భూమిని నిజాం ప్రభుత్వం నుండి ప్రజలు స్వాధీనం చేసుకున్నారని 3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పుకున్నారని. ఈ పోరాటం మూలంగా నిజాం ప్రభుత్వం గడగడ వనికిపోయిందని అప్పటికే ఫలాయనం చిత్తగించి అశక్తతతో ఉన్న నిజాం ను కూల్చడానికి యూనియన్ సైన్యం ఆవశ్యకత లేకున్నా , యూనియన్ ప్రభుత్వం నిజాం ఆగడాలని అరికట్టాలని పేరిట కమ్యూనిస్టు లక్ష్యంగా కుట్రపూరితంగా సైన్యంతో ప్రవేశించిందని, నిజాం లొంగిపోయాక తిరిగి సైన్యం వెళ్ళిపోకుండా కమ్యూనిస్టులపై, ప్రజలపై క్రూరమైన దాడి చేశారని పేర్కొన్నారు.నిజాం 2000 మందిని పొట్టన పెట్టుకుంటే పటేల్ సైన్యం 3000 మందిని ఊచకోత కోసిందని. గ్రామాల నుండి పారిపోయిన జమీందారులను గ్రామాలకు తిరిగి రప్పించిందని. ప్రజల స్వాధీనంలో ఉన్న భూములను తిరిగి వీరి వశం చేసిందని అన్నారు .ఆవిధంగా ఆ విధంగా భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజాం కంటే యూనియన్ సైన్యం తెలంగాణ ప్రజలకు సాధించుకున్న విజయాలకు తీవ్ర ద్రోహం చేసిందని పేర్కొన్నారు.అందుకే సెప్టెంబర్ 17న జరిగింది ముమ్మాటికి విద్రోహమే నని అన్నారు.

ఈ విద్రోహాన్ని దాచి పెడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో గానీ, నిజాం వ్యతిరేక పోరాటంతో కానీ సంబంధం లేని పార్టీలు వారి రాజకీయ కోణం నుండి సెప్టెంబర్ 17ను సమైక్యత దినం అని రాష్ట్రంలోని అధికార పార్టీ, విమోచన దినోత్సవం అని కేంద్రంలోని అధికార పార్టీ బిజెపి ఒక సంవత్సరం పాటు జరపాలని నిర్ణయం తీసుకోవడం, మత ఉన్మాద చర్యలను ప్రేరేపించడానికేనని, అధికారాన్ని పదిల పరుచుకోవడానికి, తమ స్వార్థపూరిత రాజకీయాలకు అనుకూలంగా చరిత్రను వక్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో ఆ వైపున తన ఫాసిస్టు చర్యలు బిజెపి వేగంగా పెంచు తుందని. టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ తదితర ప్రాంతీయ పార్టీలన్నీ విద్రోహ దినాన్ని దాచిపెడు తున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 17న తెలంగాణకు విద్రోహ దినంగా జరపాలని సీపీఐ(ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ పిలుపునిచ్చిందన్నారు.

ప్రజాస్వామికవాదులు, ప్రగతిశీల శక్తులు, ప్రజా సంఘాలు, సెప్టెంబర్ 17న విద్రోహదినంగానే పాటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి, డివిజన్ నాయకులు కుంజా కృష్ణ , మణుగూరు సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి బండ్ల వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు మణుగూరు ఏరియా కమిటీ నాయకులు వైయస్ రెడ్డి, పి ఓ డబ్ల్యు నాయకురాలు మూతి మహాలక్ష్మి , ఏఐకేఎంఎస్ నాయకులు పావురాల కుంజం భద్రయ్య , పెంట్యాల కృష్ణ , మలికంటి రమేష్ , సాధిని సీతయ్య, మడివి రమేష్, ఈశ్వర్ రెడ్డి, సమ్మయ్య, కుంజం జోగయ్య , సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్స్ ఆర్డర్స్, గుర్తింపు కార్డ్స్ పంపిణి

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 16, 18వ డివిజన్లలో మంజూరైన పెన్షన్ ఆర్డర్స్ & గుర్తింపు కార్డ్స్ ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు స్వయంగా లబ్దిదారులకు పంపిణీ చేశారు.శనివారం కొత్తూరు లోని వెంకట సాయి ఫంక్షన్ హాల్ నందు అర్హులైన వారికి ఆయా పత్రాలు అందజేశారు.మేయర్ పునుకొల్లు నీరజ గారు, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి గారు, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, మందడపు లక్ష్మీ మనోహర్, కమర్తపు మురళి, కురాకుల వలరాజ్, సుడా చైర్మన్ విజయ్, నాయకులు అంజి రెడ్డి, శ్రీనివాస్, రమాదేవి తదితరులు ఉన్నారు.



# జాతీయ జెండా ఆవిష్కరించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్యా సోనా

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ ఆదేశానుసారం కొత్తగూడెం శాసనసభ్యులు వనమా



వెంకటేశ్వరరావు పిలుపుమేరకు జాతీయ జెండా ఆవిష్కరించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్యా సోనా ఈ యొక్క కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్ రావు, ఎంపిటిసి తేజవత్ భద్రమ్మ, ఎంపీడీవో రామారావు, సూపర్డెంట్ అంకుబాబు మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ గల ఏకైక ప్రధాన మంత్రి మోడీ

**జూలూరుపాడ్/అశ్వారావుపేట సెప్టెంబరు 17( విజయం న్యూస్):** డబ్బై అయిదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతం లో నిజాయితీగా పరిపాలించే ఏకైక ప్రధానమంత్రి మోడి అని ప్రశంసించారు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో బిజెపి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేయడం జరిగినది . ఈ సందర్భంగా అయన మాట్లాడారు పేదల కోసం ఎన్నో సంక్షేమ



పథకాలు చేపట్టారని కరోనా వ్యాక్సిన్ను ప్రపంచంలో ఏ దేశం కూడా ఉచితంగా ఇవ్వలేదని కానీ మన ప్రధానమంత్రి మోడీ పేద ప్రజల కోసం ప్రజల ప్రాణాలు కాపాడటం కోసం రెండు డోసులు తర్వాత కూడా మూడోవ డోసు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రపంచంలో మన దేశం యొక్క ఖ్యాతిని ఇనుమడింప చేసిన ఏకైక, ప్రధానమంత్రి మోడీ అని అన్నారు అయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు..ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి నున్నా రమేష్ , కిసాన్ మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ , బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్ ,గిరిజన మోర్చా జిల్లా నాయకులు భుక్య శ్రీను, దళిత మోర్చా మండల అధ్యక్షుడు దర్శనాల కృష్ణయ్య, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు భూక్య రవి, సిరిపురపు గోపాలరావు , కొమ్మినేని సత్యనారాయణ ,చిలుకూరి కిరణ్ ,వందనపు సుబ్బు, వెంకటలల్, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

**అశ్వారావుపేట సెప్టెంబరు 17( విజయం న్యూస్):** భారతదేశాన్ని ప్రపంచ గురువుగా నిలబెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ 72వ పుట్టినరోజు వేడుకలను ములకలపల్లి శిశు మందిర్ స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. పిల్లలకు చాక్లెట్లు పంచడం జరిగింది. మండల అధ్యక్షులు అని మల్ శ్రీను మాట్లాడారు మోడీ చేసే కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలని వాస్తవ చరిత్రను పిల్లలకు తెలియ చేయాలన్నారు. పలువురు వక్తలు తమ ప్రసంగంలో శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈ



కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి శనగ పాటి సీతారాములు అధ్యక్షతన జరుగగ. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గూగులోత్ శంకర్ మండల కిషన్ మోర్చా తోట వెంకటేశ్వరరావు బీసీ సెల్ అధ్యక్షులు పుష్పాల వేణుగోపాల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోడ్ల రాజు నాలుగవ బూత్ అధ్యక్షులు జరిపుల శివ శెట్టిపల్లి సుధాకర్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కేపీ సత్యనారాయణ రావు ఎస్సీ మోర్చా తాళ్ల చంటి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (విజయం న్యూస్):** తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలలో భాగంగా శనివారం కొత్తగూడెంలోని



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా.వినీత్ జి. జాతీయ పథక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో అందరికి ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే నిజాం ప్రాంతానింగా పిలవబడుతున్న మన హైదరాబాద్ ప్రాంతానికి స్వతంత్ర సమరయోధులు పోరాటం చేసి సైనిక చర్యను జరిపి 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్ లో కలిపి మన ప్రాంతానికి స్వేచ్ఛ, స్వాతంత్రాలను కల్పించారని అన్నారు. ఈ క్రమంలో దేశంలో అన్ని సంస్థానాలు భారత యూనియన్ లో కలిసినప్పటికీ నిజాం రాజు కలవడానికి ఇష్టం లేకపోవడం, అలాగే అప్పట్లో ఖాసిం రజ్వీ ప్రజలపై జరిపిన హింస పెరిగిపోవడంతో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమరం భీమ్ వంటి వారు పోరాటాలు సాధించేవారని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉప ప్రధాని హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో జనరల్ చౌదరి ఆధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్లో విలీనం చేయడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అందరికీ తెలంగాణ జాతీయసమైక్యత వజ్రోత్సవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టీ. సాయి మనోహర్, కొత్తగూడెం డిఎస్పి వెంకటేశ్వర బాబు, ఏఆర్ డీఎస్పీ కె.వి.ఆర్ సత్యనారాయణ, ఆర్ఐలు సోములు, ప్రసాద్, కామరాజు నాగేశ్వరరావు కార్యాలయ ఏవో వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెరాస ప్రభుత్వం కార్యక్రమాలు ప్రజల కోసమా? ప్రచారాల కోసమా?

### ప్రజా ధనాన్ని వృధా చేస్తున్న తెరాస ప్రభుత్వం..

**మణుగూరు సెప్టెంబర్ 17 (విజయం న్యూస్):** భారతదేశంలో విలీన మైన రోజు రజాకార్ల ఆకృత్యాలు నిజాం రాజు పర్యవేక్షణ లేని కారణంగా ప్రైవేట్ సైన్యం ప్రజలను పీల్చిపిప్పి చేసి దాడులకు పాల్పడుతున్న వ్పుడు. ఆదురాగతాలపై ప్రజలు రణభేరి మోగించి . ఈ ప్రాంతాన్ని నిజాం రాజు 1948 సెప్టెంబర్ 17 ఐదవ నిజాం రాజు ఉస్మాన్ అలీ ఖాన్ కేంద్ర హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు లొంగిపోయి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సందర్భంగా ఈరోజుకు చరిత్రలో ఎంతో ప్రాధాన్యత ఉంది. ఒకవైపు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు తెలంగాణ విమోచన ఉత్సవాలను ప్రభుత్వపరంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చి గత ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ విమోచన దినాలు నిర్వహించక పోవడంలో ఆంతర్యం ఏమిటి? ఎంఐఎం మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతుంది కనుక వారి మనోభావాలు దెబ్బతింటాయి అనే ఉద్దేశంతో విమోచన దినాన్ని పాటించడం లేదు . ఈ సంవత్సరం మాత్రం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని సెప్టెంబర్ 17 రోజున భారీగా నిర్వహించడానికి ఏర్పాటు జరుగుతున్న తరుణంలో కేంద్రానికి దీటుగా ఏదో ఒక కార్యక్రమం చేయాలని ఉద్దేశంతో తెరాస ప్రభుత్వం



సందర్భోచితంగా లేని పండుగను ప్రస్తావించి . ఉత్సవాలు జరపడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే . తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ర్యాలీలు, సభలు సమావేశాలు ప్రజాధనాన్ని వృధా చేయడమే. ఈ సమావేశాల్లో ఏం ప్రసంగిస్తున్నారు? ప్రజలు ఎందుకోసం వస్తున్నారు? ఏ విషయం తెలుసు కుంటున్నారు? ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వజ్రోత్సవాలు పేరుతో ప్రకటించిన నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం జాతీయ జెండాలను ఎగరవేసి ప్రచారం చేసి ప్రదర్శించి నెల రోజులు కాకముందే మళ్లీ అదే పద్ధతిలో జాతీయ పతాకాలను ప్రదర్శించడం వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని . ప్రజలు అన్ని గమనిస్తున్నారని. సరైన సమయంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని . కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల వైస్ ప్రెసిడెంట్ పులిపాటి పాపారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి షరీఫ్, నూరుద్దీన్, కంప రవి, బూర్గుల కిరణ్ మోహన్ ,ఎస్ వి వి నాయుడు, జానపాటి వేణు, షకీల్ కుంజా రమేష్ పాల్గొన్నారు.

# ఏన్కూరులో ఘనంగా విశ్వకర్మ జయంతి

**ఏన్కూరు, సెప్టెంబర్ 17(విజయం న్యూస్):** ఏన్కూరు మండల విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శనివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఏన్కూరులోని బ్రహ్మంగారి దేవాలయంలో విశ్వబ్రాహ్మణులు



ప్రత్యేక పూజలు చేశారు. తొలుత జెండాను ఆవిష్కరించారు. జై విశ్వ కర్మ, జై బ్రహ్మంగారు, జై గోవిందమాంబ, జై ఈశ్వరమ్మ, జై సిద్దయ్య అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ సృష్టికి మూల కారకుడు విశ్వకర్మ అని అన్నారు. భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను తన దివ్య దృష్టితో కాలజ్ఞాన రూపంలో వివరించిన మహానుభావుడు, సంఘసంస్కర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని కొనియాడారు. ఏన్కూరులోని బ్రహ్మంగారి ఆలయ అభివృద్ధికి విశ్వబ్రాహ్మణులంతా కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజు నరసయ్య చారి, పోడకంటి పాపయ్య చారి, అత్తలూరి కోటా చారి, జుజ్జూరి కృష్ణమాచారి, పోడకంటి వెంకట నరసయ్య చారి, భాస్కరాచారి, రుద్రాక్షల నాగాచారి, బాలబత్తుల శివకుమార్, పుల్లయ్య చారి, మల్లెల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఏన్కూరులో మరోచోట జరిగిన విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షుడు ఉరిమెళ్ళ లింగాచారి, జె.కృష్ణమాచారి, సురేష్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలా జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు

**చంద్రుగొండ, సెప్టెంబర్17(విజయం న్యూస్):** తెలంగాణ ప్రాంతం పోరాటాలతో నిర్మించబడిందని, నాటినుండి నేటి వరకు ఈ ప్రాంత ప్రజలు పోరాటాలే జీవనంగా కొనసాగారని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలలో భాగంగా రైతు వేదికలో జాతీయ జెండాను అంకిరెడ్డి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ పార్వతి, రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ వర్స రవికుమార్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై విజయలక్ష్మి,జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పంచాయతీ కార్యాలయలలో, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరకుళ్ళ సత్యనారాయణ, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు, జిల్లా నాయకులు మాలోత్ భోజ్య నాయక్,సారేపల్లి శేఖర్, భూపతి శ్రీనివాసరావు, గాదె శివ ప్రసాద్, గాదే లింగయ్య, సంగగోండి రాఘవులు,తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ జెండా ఆవిష్కరించిన మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్

**వైరా సెప్టెంబర్ 17 (విజయం న్యూస్):** భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి నైజాం నవాబుకు వ్యతిరేకంగా వేలాదిమంది వీరులు అమరులై తెలంగాణను ఇండియన్ యూనియన్ లో సెప్టెంబర్ 17న విలీనం చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు భాగంగా ఈరోజు వైరా పురపాలక సంఘం లో వైరా పురపాలక సంఘం చైర్మన్ సూతకాని జైపాల్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి అమరులకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైట్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు,వార్డు కౌన్సిలర్లు కర్నాటి నందిని, ఎదునూరి పద్మజ, దారెల్లి పవిత్ర కుమారి, లక్ష్మి భాయ్, నాయకులు దార్న రాజశేఖర్, కర్నాటి హనుమంతరావు, ఎదునూరు శీను, మరికంటి శివ, సూర్యదేవర శ్రీధర్, కన్నెగంటి హుస్సేన్ మున్సిపాల్టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇంజం



**ఏన్కూరు, సెప్టెంబర్ 17(విజయం న్యూస్):** తెలంగాణ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇంజం ఉపేందర్ ఎన్నికయ్యారు. ఖమ్మం టీవీ టుడే లో పనిచేస్తున్న తనను తెలంగాణ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ కు ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, తనకు అప్పగించిన బాధ్యతను తూచ తప్పకుండా పాటిస్తానని ఉపేందర్ తెలిపారు.

# గరిడేపల్లి లక్ష్మికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ సెప్టెంబర్ 17 విజయం న్యూస్:** తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ పరిధి కి చెందిన టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జి. వి. ఆర్ మత్యమూర్తి గరిడేపల్లి లక్ష్మి (74)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి



చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాస గృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చరు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి ఘటనపై విచారణకు ఆదేశించిన పోలీస్ కమిషనర్

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** ఇటీవల గణేష్ నిమజ్జనం ఊరే గింపు సందర్భంగా నేలకొండపల్లిలో జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. నేలకొండపల్లి ఎస్సై స్రవంతిరెడ్డి దళితులను అవమానపరిచేలా దూషించారని ఆరోపిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు గురువారం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ గారిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదులో వాస్తవాల పరిశీలించేందుకు విచారణ అధి కారిగా అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ శభరిష్ (ఐపియస్) అధికారిని నియమించారు. విచారణ అధికారి నివేదిక ఆధారంగా నేలకొండపల్లి ఎస్సై పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు పలువురి మద్దతు...

**మణుగూరు రూరల్ సెప్టెంబర్ 17(విజయం న్యూస్):** కాంట్రాక్ట్ కార్మికులు ఇంకెంతకాలం శ్రమదోపిడి కి గురవ్వాలి:జేఏసీ నాయకుల సూటి ప్రశ్న సమ్మెకు పలువురి మద్దతు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు ఇంకెంతకాలం శ్రమ దోపిడికి గురవ్వాలని మణుగూరు జేఏసీ నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ .సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన



నిరవధిక సమ్మె శనివారానికి 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ సమ్మెను ఉద్దేశించి జేఏసి నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో 26 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి అవుతున్నారని,వారికి ఆరోగ్య భద్రత లేదని, విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై మరణిస్తే సరైన ఎక్స్‌గ్రేసియా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గనుల్లో పనిచేస్తూ మరణిస్తే నాన్ ఆక్సిడెంట్ మరణాలు గా పరిగణించి ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వడం లేదని తెలిపారు. కొంతమంది సింగరేణి అధికారులు అత్యుత్సాహంతో చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతూ కాంట్రాక్ట్ కార్మికులను కాంట్రాక్టర్లను భయభ్రాంతులకు గురి చేస్తూ సమ్మె విచ్ఛిన్నానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారు తమ విధానాలు మార్చుకుని సమ్మెకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎం నాగేశ్వరరావు, గద్దల శ్రీను, ఆర్ మధుసూదన్ రెడ్డి, వెలగపల్లి జాన్, ఎండి గౌస్, మంగీలాల్, ఉప్పు తల నరసింహారావు, పీ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై జెండా ఆవిష్కరించిన వైరా నియోజకవర్గ ఇన్చార్జి మాలోత్ రాందాస్ నాయక్

**వైరా సెప్టెంబర్ 17 (విజయం న్యూస్):** వైరా పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాముల ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై జెండా ఆవిష్కరించిన వైరా నియోజకవర్గ ఇన్చార్జి మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైరా మండల కన్వీనర్ శీలం వెంకట నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలేటి నరసింహారావు జిల్లా నాయకులు పొదిలి హరినాథ్ పినపాక సర్పంచ్ బుడగం దాసుగారు 15వ వార్డు కౌన్సిలర్ గుడిపూడి సురేష్ యడ్లపల్లి వీరయ్య చౌదరి వైరా మండల బీసీ సెల్ అధ్యక్షుడు సప్పిడి వెంకటేశ్వరరావు కేజీ సిరిపురం ఎంపీటీసీ మట్టూరి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచ బంటి నాగేశ్వరరావు కొత్త జగన్నాధ రావు వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి అశోక్ వైరా మండల %ర% సెల్ అధ్యక్షుడు గుగులోతు రాము పణితి శ్రీను పల్లపు కొండల రావు వాడపల్లి రామారావు ఏదునూరి శ్రీను sk కౌసర్ బ్రహ్మ రాశి హనుమంతరావు దురిశెట్టి నరసింహారావు ఏదునూరి చిన్న కోటయ్య కర్నాటి రవి sk అఫ్జల్ దుగ్గిరాల బాల స్వామి బండారు రామారావు వాడపల్లి నరసింహారావు మడక భద్రాచలం యాలావుల సురేష్ కిరణ్ తోటకూర గోపి మెరుగు వెంకటి తోటకూర చిన్న వీరబాబు బత్తుల రాజ, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## వైరాలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞమహోత్సవ వేడుకలు

**వైరా సెప్టెంబర్ 17 (విజయం న్యూస్):** వైరాపట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి మందిరంలో జగద్గురువు విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవ వేడుకలు పట్టణంలోని విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని అత్యంతభక్తి శ్రద్దలతో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు, మొదట విశ్వకర్మ పతాకాన్ని,చిత్రపటాన్నీ ఊరేగించి, పూజించి విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యధర్శి రుద్రాక్షల.నరసింహాచారి మాట్లాడుతూ ఈరోజు జద్గురువు విరాట్ విశ్వకర్మ అవతరించిన రోజు మానవాళికి జీవనానికి అవసరమైన వృత్తులు ఉద్భవించిన రోజుగా విశ్వకర్మ జయంతి విశ్వబ్రాహ్మణులం జరుపుకుంటున్నాము నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అధికారికంగా జరపటాన్నీ హర్షిస్తున్నామని అందుకు ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలుపుతూ అదేవింగా వైరా నియోజకవర్గపరిదిలో సుమారు15వేల జనాభా కలిగిన అర్హులైన పేదవిశ్వకర్మలందరికి విశ్వకర్మ భంధు పధకం అమలు చేసి చేతి వృత్తులకు చేయూతనిచ్చి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రుద్రాక్షల.నరసింహాచారి, దంతోజు.వెంకటాచారి సజ్జనపు పర్వతాచారి, రంగురూపాచారి బండారు. అనంతాచారి చిట్టోజు నాగేశ్వరరావు లయన్స్క్లబ్. ప్రసిడెంట్. చింతోజు నాగేశ్వరరావు, లక్ష్మయ్య రమేష్, లయన్. నంబూరి.మధు ,లయన్ ప్రభాకర్ అర్చకులు. రంగు.పాపాచార్యులు మహిళలు పాల్గొన్నారు.



# 30వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 17(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలం లోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ %ఆ%ఆర్




పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికీ 30వ రోజుకు చేరుకున్నాయి.దీక్షలో వర్తక సంఘం బూర్గంపహాడ్ నుండి పాల్గొన్నారు గూడూరి వెంకన్న, మహమ్మద్ ఆరిఫ్,గుంటుపల్లి రాము, జక్కం సర్వేశ్వరరావు, గుంటుపల్లి జగదీష్, సంక జనార్ధన్,గుంటుపల్లి సూర్య ప్రకాష్,చెన్నం సతీష్, పిల్లలమర్రి గోపి,బోల్లు మధు, బేతనభట్ల హరిప్రసాద్, వనమా రమేష్,పొదిల లక్ష్మణ్,మహమ్మద్ ముంతాజ్,జక్కం ఉదయ్ కిరణ్,చిన్ని అనంత్, పెండ్యాల రాజేష్,మహమ్మద్ ముజాహిద్,జక్కం శ్రీనివాస్, భూపతి స్టాలిన్,చల్లా ప్రభుదేవ్,సెల్ షాప్ సందీప్, ఎస్.కె రహిమున్నీసా బేగం, ఎస్ కే గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

పలువురు నాయకులు ఈ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 రోజులుగా రిలే నిరాహార దీక్షలు మండల కేంద్రంలో జరుగుతున్న అధికార పార్టీ పెద్దలు కనీసం స్పందించకపోవడం విచారకరమని దీనిని ఖండిస్తున్నామని ఘాటుగా స్పందించారు. ప్రజల ఓట్లతో గెలిచినటువంటి ప్రజాప్రతినిధులు ఊరు మొత్తం పంపు ప్రాంతవాసులు 30 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న వీరి సమస్యపై కనీసం సానుభూతి కూడా ప్రకటించకపోవడం హేయమైన చర్య అని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాల నుండి ఓట్ల రూపంలో తీవ్రమైన వ్యతిరేకతను వారు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు నాయకులు హెచ్చరించారు.శనివారం దీక్షలో కూర్చున్న వర్తక సంఘం సభ్యులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చందా సంతోష్, పేర్నాకి నవీన్, ఎస్ కే చోటే బాయ్, కాటిబోయిన నాగేశ్వరరావు, గోల్కొండ ప్రభాకర్, మాజీ జడ్పిటిసి భూపల్లి నరసింహారావు, మాజీ సర్పంచ్ జెక్కం సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు తాళ్లూరి జగదీష్, సిపిఐ నాయకులు పేరాల శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు రాయల వెంకటేశ్వర్లు, వైయస్సార్ టిపి నాయకులు వెంకటేశ్వర్లు, మరియు జేఏసీ కమిటీ కన్వీనర్ కే వీ రమణ, ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, కుంజా వెంకటరమణ, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

**వైరా సెప్టెంబర్ 17 (విజయం న్యూస్):** తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ క్యాంపు కార్యాలయం నందు, ఎమ్మెల్యే ఆదేశానుసారం బొర్రా రాజశేఖర్,తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 75వ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల జరుగుతున్న వేళ, తెలంగాణ రాష్ట్రం ఆనాటి నిజాం పాలన నుంచి భారత దేశ పటంలో విలీనమైన సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమం ఈ 17 సెప్టెంబర్, 2022 నాటికి 75వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా మీ అందరికీ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు.ఈ యొక్క కార్యక్రమంలో వైరా మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్టా జిల్లా దిశా కమిటీ సభ్యులు కృష్ణార్జున రావు, వైరా జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, వైరా ఎంపీపీ వేల్పుల పావని, వైరా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దార్న రాజశేఖర్, జడ్పీ కో ఆప్షన్ లాల్ మొహమ్మద్, చేపల సొసైటీ చైర్మన్ రహీం, వార్డు కౌన్సిలర్లు పవిత్ర కుమారి, ఎదునూరి పద్మజ, లక్ష్మీబాయి, వైరా రామాలయ చైర్మన్ పోల శ్రీనివాసరావు, %బాజా% వైరా సొసైటీ డైరెక్టర్లు కొప్పుల వెంకటేశ్వర రావు, VC సత్యనారాయణ, బల్లెపోగు శ్రీను, నాయకులు పరుచూరి రామారావు, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, తుమ్మల చిన్ని, కనగంటి రాము, వేల్పుల బిక్షారావు, తేళ్ళూరి కృష్ణ, నల్లగట్ల రంజిత్, పనితీ నవీన్, పర్సా రామకృష్ణ, తురక బాబు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది, మునిసిపాలిటీ సిబ్బంది, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# జాతీయ సమైక్యత వజ్రోత్సవాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (విజయం న్యూస్):** జాతీయ సమైక్యత వజ్రోత్సవాల్లో కొత్తగూడెంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వనమా, ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్లు కొల్లాపూర్ ధర్మరాజు, రుక్మందర్ బండారి, సత్యభామ, జయంతి మసూద్, మోర రూప, పల్లపు లక్ష్మణ్, అంబుల వేణు, వేముల ప్రసాద్, బండి నరసింహ, అఫ్జల్ ఉన్నిసా బేగం, అజ్మీరా సుజాత, కో ఆప్షన్ సభ్యులు కనుకుంట్ల పార్వతి, దూడల బుచ్చయ్య, సుందర్, ఆరిఫ్ ఖాన్, ఎంపీటీసీ కూసాని వీరభద్రం, దిశా కమిటీ సభ్యులు పరంజ్యోతి రావు, రైతు సమన్వయ సభ్యులు కరుణాకర్, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉమర్, మండల కార్యదర్శి కనకరాజు, మరియు టిఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, మసూద్, యూసుఫ్, మాదా శ్రీరాములు, కొండ స్వామి, మోరే రమేష్, కూరపాటి సుధాకర్, విజయ్, పూర్ణ, మధుసూదన్ రావు, ఆవునూరి చంద్రయ్య, బాలాజీ నాయక్, గౌస్, సురేందర్ పిల్లి కుమార్, పెయింటర్ రాజేష్, నగేష్, నాగేందర్, బుచ్చయ్య, కొయ్యాడ శ్రీను, గుబ్బల శ్రీను, కృష్ణార్జునరావ్, గణేష్, పూసపాటి శ్రీను, ఉర్దూగర్ డైరెక్టర్ జానీ, పోస్ట్ ఆఫీస్ వాసు, భాస్కర్, ఇనిగల మొగిలి, ఈశ్వర్, మున్నా, సందీప్, బొంకూరి పరమేష్, దంసలపూడి భాస్కర్, బోర్రగళ్ళ రమేష్, కర్రీ శేఖర్, టిఆర్ఎస్ మహిళా నాయకురాలు మాట్ల గాయత్రి, నక్క సృజన, కెడెం కృపావేని, కర్రీ అపర్ణ, సంతోషమ్మ, వెంకటమ్మ, సుజాత, రాధ మరియు టిఆర్ఎస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## జాలుముడి కాలువను పరిశీలించిన సీఎల్పీ నేత భట్టి

**మధిర, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** మధిర మండలంలోని జాలముడి కాలువను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. జాలముడి కాలువ వెంబడి పిచ్చి మొక్కలు పెరగడంతో దిగివనున్న రైతుల పొలాలకు సాగునీరు సక్రమంగా పారడం లేదని బాధిత రైతులు సీఎల్పీ నేత భట్టి దృష్టికి తీసుకువచ్చారు రైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఆయన అక్కడికి వెళ్లి కాలువ పనితీరును పరిశీలించారు. ఇరిగేషన్ డిఈ ని పిలిపించుకొని కాలువ వెంబడి పేరుకుపోయిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కాలువ నీరు చివరి ఎకరానికి సైతం పారే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల ప్రెసిడెంట్ కిషోర్ పారుపల్లి విజయ్ యూత్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి సర్పంచ్ మదర్ వంశి శ్రీనివాస్ కర్నాటి రామారావు కొంతమంది రైతులు పాల్గొన్నారు

## టీఎన్జీవోస్ టౌన్ అధ్యక్ష,కార్యదర్శులను సన్మానించిన డ్రైవర్స్ అసోసియేషన్....

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** టీఎన్జీవోస్ టౌన్ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నికయిన షేక్.నాగుల్ మీరా,కట్ట నవీన్ కుమార్ లను



తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ. హకీమ్, దాసరి వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణ లో ఉన్న టీఎన్జీవోస్ కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్,జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్ ల అధ్యక్షతన శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు బి.రామారావు గౌడ్,పట్టణ అధ్యక్షులు లింగంపల్లి గంగన్న,గౌరవ అధ్యక్షులు జి.నాగరాజు, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, జానీ, సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాయల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం..

**ఖమ్మంరూరల్, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):** ఖమ్మం రూరల్ మండలం శ్రీ సాయి గణేష్ నగర్ కాలనీలో తెలంగాణ ఆవిర్భావ వజ్రోత్సవాలలో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు హాజరు కాగా తన క్యాంపు కార్యాలయం నందు జాతీయ జెండాను ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, ముత్తగూడెం సర్పంచ్ గోనె భుజంగరెడ్డి, తనగంపాడు సర్పంచ్ కేతినేని వేణు, గోళ్ళపాడు మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, ఎరబోలు శ్రీనివాస్, లింగా శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరెంపుల రామయ్య, ఓబీసీ సెల్ అధ్యక్షులు అయితగాని అంజయ్య, బానోత్ బాస్కర్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంపెల్లి మహేష్,వంగూరి రవి,బానోత్ హరినాద్,సుమన్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోత్ దివ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.







# నైజాం మోడీ

**రజాకార్లను మించిన బీజేపీ దోపిడీ**

**నిజాం దొరలకు...బీజేపీ కార్పొరేట్లకు...**

**హిందూ ముస్లిం విభజనకే విమోచన**

**వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, జిల్లా కార్యదర్శి నున్నా**

**ఖమ్మం, సెప్టెంబర్, 17(విజయంన్యూస్):** నైజాంను మించి అరాచకాల కు ప్రధాని నరేంద్రమోడీ పాల్పడుతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. రజాకార్లను మించి బీజేపీ దోపిడీ పాలన సాగుతోందన్నారు. నిజాం దొరలకు దోచిపెడితే...మోడీ కార్పొరేట్లకు కట్టబెడుతున్నాడని ఆరోపించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ ముస్లింల మధ్య విభేదాలు సృష్టించేందుకు బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ఖమ్మం త్రీటౌన్ ప్రాంతంలోని గ్రెయిన్ మార్కెట్ యార్డులో శనివారం ఏర్పాటు చేసిన వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభలో వారు మాట్లాడారు. కష్టజీవుల తరఫున కమ్యూనిస్టులు చేసిన పోరాట ఫలితంగా తెలంగాణలో గ్రామ స్వరాజ్య స్థాపన మొదల్కొందన్నారు. ఈ పోరాటంలో ఇసుమంతైనా పాత్రలేని బీజేపీ తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో వేడుకలు జరపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాయుధ పోరాటాన్ని హిందువులు ముస్లిం రాజుపై చేసిన యుద్ధంగా చిత్రీకరిస్తూ విమోచన దినోత్సవం పేరుతో చరిత్రను వక్రీకరించి, ప్రజలను పక్కదోవ పట్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ముస్లింలపై పోరాటమైతే బందగీ, షోయబుల్లాఖాన్, ముగ్దూం మొహినొద్దీన్... వంటివారు ఎందుకు సాయుధ పోరాటంలో భాగమయ్యారో చెప్పాలని బీజేపీ నేతలను ప్రశ్నించారు. నైజాం, నెహ్రూ సైన్యాల మధ్య యుద్ధం జరిగితే ఒక రక్తపు బొట్టుకూడా రాలకుండా హైదరాబాద్ సంస్థాన విలీనం ఎలా సాధ్యమైందన్నారు. ఈ యుద్ధంలో నిజాం ఓడిపోతే ఎన్నో వేల మందిని పొట్టన పెట్టుకున్నందుకు ఆయన్ను శిక్షించాలి కానీ 'రాజప్రముఖ్' బిరుదుతో ఎందుకు సత్కరించినట్లని ప్రశ్నించారు. రూ.కోట్ల విలువ చేసే భరణాలు, ఆభరణాలు నిజాంకు ఎందుకు ఇచ్చినట్లు అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా గ్రామాలు కమ్యూనిస్టుల వశమవుతున్నాయనే దుగ్ధతో కాంగ్రెస్, బ్రిటిష్, పాకిస్తాన్ జాతీయ నేత జిన్నా, నిజాం ప్రభువు ఏకమై తెలంగాణ సంస్థానాన్నిభారతదేశంలో విలీనం చేసినట్లు చెప్పారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో భాగంగా నాలుగు వేల మంది కమ్యూనిస్టులు ప్రాణార్పణ గావించారన్నారు. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందిన చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, మంచికంటి రాంకిషన్‌రావు, సర్వదేవభట్ల రామనాథం, కేఎల్ నర్సింహారావు, బోడేపూడి వెంకటేశ్వరరావు, తమ్మినేని సుబయ్య... వంటి వేలాది మంది యోధులు ఉన్నారన్నారు. హోంమంత్రిగా నెహ్రూ సైన్యాన్ని ముందుకు నడిపిన వల్లభాయ్ పటేల్‌ను కూడా చివరకు బీజేపీ తమ నాయకుడిగా చెప్పుకోవడం వారి వక్రబుద్ధికి నిదర్శనమన్నారు. సెప్టెంబర్ 10న చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను విలీన దినోత్సవం నేపథ్యంలో శనివారం నాటితో ముగిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పోరాట ఫలితంగా భూసంస్కరణలు అమల్లోకి వచ్చి దున్నేవాడికి భూమి దక్కిందన్నారు. 38ఈ వంటి కౌలుదారి చట్టం వచ్చిందన్నారు. పోరాట ఫలితంగా సాధించుకున్న చట్టాలను బీజేపీ కాలరాస్తోందన్నారు. దున్నే భూములు, ప్రజల ఆస్తులను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతోందన్నారు. ఫలితంగా అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లు ప్రభుత్వ రంగ సంస్థలను ధారాదత్తం చేసుకుంటూ ప్రపంచ కుబేరులుగా ఎదిగారన్నారు. రోడ్డు, రైల్వేలు, ఓడరేవులు, విమానాశ్రయాలు ఇలా ఒకదాని వెంట ఒకటి బీజేపీ కార్పొరేట్లకు కట్టబెడుతోందని దుయ్యబట్టారు. హిందూ ముస్లిం విభజన కోసమే బీజేపీ విమోచన దినోత్సవం నిర్వహిస్తోందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్యాణం వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, బండారు రమేష్, తుమ్మా విష్ణు, వన్, టూ, త్రీటౌన్ కార్యదర్శులు ఎంఏ జబ్బార్, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాస్, అర్బన్ నాయకులు ఎస్‌కే మీరా, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావ్, త్రీటౌన్ నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, పత్తిపాక నాగసులోచన, శీలం వీరబాబు, బండారు వీరబాబు, ఎస్‌కే సైదులు, ఎస్‌కే ఇమామ్, పాశం సత్యనారాయణ, కార్మిక నాయకులు చంద్రగాని రామ్మూర్తి, మల్లారెడ్డి, వీరస్వామి, వెంకటేశ్వరరావు, పీరయ్య, నల్లమాసు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 విమోచన కాదు తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన రోజు

**విమోచన పేరిట సభలు జరపడం సరికాదు**

**ఉత్సవాలు గర్వంగా గౌరవంగా ఉండాలే తప్ప గాయపరచొద్దు**

**తెలంగాణలో భూములు పంచింది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి సెప్టెంబర్, 17(విజయంన్యూస్):** నిజాం రాజ్యం నుంచి తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన 1948 సెప్టెంబర్ 17 రోజును నిజాం నుంచి విమోచన వచ్చిందని మతం రంగు పూసి ఆనాటి గాయాలు అన్ని లేపి గుర్తు చేసి మరోసారి తెలంగాణలో మత ఘర్షణలు సృష్టించి రాష్ట్రాన్ని కబలించుకోవాలని మతోన్మాద శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని రాయల నాగేశ్వరరావు తెలిపారు. పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు జరిగిన పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేని రాజకీయ పార్టీల నాయకులు రాజకీయ అధికారం పొందడానికి చరిత్రను వక్రీకరించే విధంగా హైదరాబాదులో సభలు జరుపుతున్నారని మండిపడ్డారు. బ్రిటిష్ రాజ్యం నుంచి భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందన్నారు. అదేవిధంగా నిజాం రాజ్యం నుంచి సెప్టెంబర్ 17న తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందన్నారు. ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు అయినప్పుడు సెప్టెంబర్ 17 స్వాతంత్రం దినోత్సవం కాకుండా ఇంకో పేరు పెట్టి ఉత్సవాలు చేయడం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ వజ్రోత్సవాలు గర్వంగా, గౌరవంగా ఉండాలి తప్ప ప్రజల మనసులను గాయాలు చేసే విధంగా ఉండొద్దని పేర్కొన్నారు. ఆనాడు జరిగిన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులను, వారి వారసులను ఈ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా గౌరవించుకోవాలని తెలిపారు. దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు భూమి హక్కు కల్పించిందన్నారు. మొట్టమొదటిసారిగా దేశంలో కాంగ్రెస్ భూ పంపిణీ చేసిందని గుర్తు చేశారు. దేశానికి, తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నే స్వాతంత్రం తీసుకువచ్చిందన్నారు. 60 ఏళ్ల తెలంగాణ కలను కూడా కాంగ్రెస్ పార్టీ నే నెరవేర్చిందని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో మత ఘర్షణలు సృష్టించి తెలంగాణను కబళించడానికి మతోన్మాద శక్తులు చేస్తున్న ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అడ్డుకుంటుంది అని ఖమ్మం



జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపధ్యక్షుడు బోయిన వేణు, నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా చిన్న నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దొసపటి శేఖర్,రెగురి హనుమంత్ రావు,వడ్డే జగన్, ఎండ్రావత్ రుషికేశ్,పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీఎస్సీ సెల్ నాయకులు సూరేపల్లి రవి, తిరుమయల పాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజ శేఖర్, అచర్ల గూడెం ఉప సర్పంచ్ మగం సైదులు,సదాశివపురం ఉప సర్పంచ్ మెళ్ళ చెరువు నాగేశ్వరరావు,మంగాపురం మాజీ ఎంపీటీసీ భూక్యా శ్రీరాములు,పిన్ని బోయిన సుబ్బారావు,ఖమ్మం జిల్లా ఎన్ఎస్ యూఐ ఉపాధ్యక్షుడు గుగులోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు.